నెం.P1/437(1)/2026/DPTO-KNSM

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,
డా .బి .ఆర్..అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, తేది.06.10.2026.

**<u>డా .బి .ఆర్..అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధి లోని బస్ స్టేషన్ల యందు గల ఖాళీ స్టాల్స్/షాపులు/ క్యాంటీన్లను/ ఫాస్ట్ ఫుడ్స్/ మోటార్ సైకిల్ స్టాండ్స్/ గోడౌన్లు మరియు టాయిలెట్స్ నిర్వహించుటకు కొరకు టెండరు ప్రకటన :</u>**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారి రవాణా సంస్థ, డా .బి .ఆర్..అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిది లోని బస స్టేషన్ల యందు గల ఖాళీ స్టాల్స్/ షాపులు/ క్యాంటీన్లను/ఫాస్ట్ ఫుడ్ / మోటార్ సైకిల్ స్టాండ్స్/ గోడౌన్లు మరియు టాయిలెట్స్ నిర్వహించుటకు కొరకు ఆసక్తి గల వ్యాపారస్తులు నుండి మరియు షెడ్యూలుకులము, షెడ్యూలుతెగలు మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతులు నుండి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించడమైనది. వివరములకు జతపరచిన పేజీలను చూడవలెను.

01. ఆయా స్టాల్స్, షాపులు, క్యాంటీన్లు, ఫాస్ట్ ఫుడ్ /మోటర్ సైకిల్ స్టాండ్లు, గోడౌన్లు మరియు_టాయిలెట్స్ నిర్వహించుట మొదలైన వాటి వివరములు, వాటికి ముందుగా చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము, నియమ నిబంధనలతో కూడిన టెండర్ ఫారములు డా .బి .ఆర్..అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిది లోని డిపో మేనేజర్ల వారి కార్యాలయముల నుండి ఆఫీసు పని దినములలో ది.**12.10.2026** నుండి ది.**27.10.2026** వరకు ఉ||గం|| **10.30** నుండి సా||గం|| **05.00** ల వరకు మరియు **28.10.2026** మధ్యాహ్నం గం|| **01.00** వరకు అమలాపురం డిపో నందు పొందవచ్చును.
    <u>దరఖాస్తు ఫారమ్ ధరలు:</u>
    **1) A-** క్లాసు బస్ స్టేషన్ల స్టాల్స్ కు రూ **1000/- +** జి.ఎస్.టి. , **2) B -** క్లాసు బస్ స్టేషన్ల స్టాల్స్ కు రూ **750/- +** జి.ఎస్.టి. **3) C-** క్లాసు బస్ స్టేషన్ల స్టాల్స్ రూ.**250/- +** జి.ఎస్.టి. **4).** టాయిలెట్స్ నిర్వహించుటకు రూ **1,500/- +** జి.ఎస్.టి. నగదు రూపంలో చెల్లించి పొందవచ్చును.
02. లైసెన్స్ కాలపరిమితి:- **1).** స్టాల్స్/షాపులు/ఫాస్ట్ ఫుడ్ / గోడౌన్లు లకు **5** సం.లు, **2).** మోటార్ సైకిల్ స్టాండ్స్ కు **4** సం.లు **3)** టాయిలెట్స్ నిర్వహించుటకు **2** సం.లు , పని తీరును బట్టి మూడవ సంవత్సరం పొడిగింపు
03. షెడ్యూలుకులము, షెడ్యూలుతెగలు మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు మండల రెవిన్యూ అధికారి లేదా తత్సమాన అధికారి గాని లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించ బడిన అధికారి ఇటీవల జారీచేసిన కుల ధృవీకరణ పత్రమును వారి టెండర్ ఫారం నకు జతచేయవలెను. సదరు కుల ధృవీకరణ పత్రము నకిలీ పత్రమని ఋజువైన యెడల సదరు అభ్యర్థి ఐ.పి.సి. సెక్షన్ ప్రకారము శిక్షకు అర్హుడు. అంతియే గాక సదరు అభ్యర్థి చెల్లించిన ధరావత్తు సంస్థ ఖాతాలో జమచేయబడును.
04. టాయిలెట్స్ నిర్వహించుటకు కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ కు లైసెన్స్ ఫీజు చెల్లించు ప్రాతిపదికన సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్/నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్/వాలంటరి ఆర్గనైజేషన్/ నాన్ ప్రాఫిట్ మేకింగ్ ఆర్గనైజేషన్ మరియు స్థానిక సఫాయి కర్మచారీలు అర్హులు. మరియు సి క్లాసు బస్ స్టేషన్ల యందు టాయిలెట్స్ నిర్వహించుటకు స్థానిక ప్రైవేటు ఇండివిడ్యూవల్స్ కూడా అర్హులు
05. పైన తెలిపిన స్టాల్స్ / షాపులు/కాంటీన్/ఖాళీ స్థలములకు/ టాయిలెట్స్ నిర్వహించుటకు ఎంపిక కాబడిన అభ్యర్థి ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. వారితో వాటికి సంబంధించిన లైసెన్స్ అగ్రిమెంట్ చేయవలయును.
06. పైన తెలిపిన స్టాల్స్ / షాపులు/కాంటీన్/ఖాళీ స్థలములు మరియు టాయిలెట్స్ నిర్వహించుట మొదలైన వాటికి ఒక్కొక్క దానికి విడివిడి గా టెండర్ ఫారంలు సమర్పించవలెను.
07. టెండర్ వేయువారు అప్లికేషనుతో పాటు ఆధార్ కార్డు మరియు పాను కార్డు జిరాక్స్ లు అవ్వసరిగా జతచేయవలయును.
08. టెండర్ వేయువారు అప్లికేషనుతో పాటు టెర్మ్స్ అండ్ కండిషన్సులు ప్రతిపేజి క్రింద టెండర్ దారుడు సంతకం కచ్చితంగా చేసి, జత చేయవలయును.

(తరువాత పేజి)

09. టెండర్ ఫారంను అసంపూర్ణముగా పూరించిన, టెండర్ ప్రకటన యందు పేర్కొనిన వ్యాపారము తెలపకుండాను, టెండర్ ప్రకటనలో తెలిపిన వ్యాపారము కాకుండా వేరొక వ్యాపారము తెలిపినను, నిర్ణయించిన ధరావత్తు సొమ్ము (EMD) కంటే తక్కువ చెల్లించిన టెండర్ ఫారంను తిరస్కరించి, వారు చెల్లించిన ధరావత్తు సొమ్మును కార్పొరేషన్ ఖాతాకు జమచేయబడును.

11. పూర్తి చేసిన టెండరు ఫారములతో ధరావత్తు (EMD) మొత్తానికి అకౌంట్స్ ఇన్‌చార్జ్, పి.డి.టి., డా .బి .ఆర్..అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం. **(The Accounts In-charge,PTD,Dr. B.R. Ambedkar Konaseema District,Amalapuram) Payble at Amalapuram** వారి పేర చెల్లు బాటు అగునట్లు ఏదేని జాతీయ బ్యాంకు నుండి పొందిన క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్ (చెక్కులు అనుమతించబడవు) జత చేసి సీల్డ్ కవర్లో వుంచి ప్రతి స్టాల్ కు వేరు వేరుగా కవరు మీద డిపో పేరు, స్టాల్ నెంబరు, వ్యాపార స్వభావము, బస్సు స్టేషన్ పేరు వ్రాసి టెండర్ ఫారంలు ది. **28.10.2026** ఉదయం గం|| **10.30** నుండి మధ్యాహ్నం గం|| **02.00** ల లోపు అమలాపురం, జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు వేయవలయును.

12. సదరు సీలు వేయబడిన టెండర్ ఫారంలు అదే రోజు అనగా ది.**28.10.2026** మధ్యాహ్నం గం|| **03.00** లకు టెండర్ దార్ల సమక్షములో తెరవబడును.

13. ఎంపిక కాబడిన లైసెన్స్ దారుడు లైసెన్స్ ఫీజు మరియు ఇతర చార్జెస్ తో బాటు వాటిపై జి.ఎస్.టి కలిపి చెల్లించవలెను

14. ఆర్.టి.సి లో పనిచేయుచున్న వారు కాని, వారి కుటుంబ సభ్యులు గాని ఈ టెండర్ల నందు పాల్గొన రాదు.

15. పైన తెలిపిన స్టాల్స్ యొక్క కొలతలు మార్పు చేయు అధికారం మరియు ఎట్టి కారణం చూపకుండా ఏదైనా **1** లేదా అన్ని స్టాల్స్ ను రద్దు చేసే అధికారం సంస్థకు కలదు అని తెలియజేయుదమైనది.

16. కమిటీ నిర్ణయమే తుది నిర్ణయం.

జిల్లా ప్రజా రవాణా అధికారి

ఎ..పి.ఎస్.ఆర్.టి.సి.,

డా .బి .ఆర్..అంబేద్కర్ కోనసీమ జిల్లా

అమలాపురం

| 28.10.2026 న నిర్వహించబోయే టెండర్లకు ప్రతిపాదించబడిన స్టాల్స్ | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| SL. No | District | Depot | Name of the Bus Station/ Shelter | Classification of Bus Station | Space/ Pucca/ Area in sft. | Stall No. | Nature of Business & Location (O.S/Pucca) | Application cost | EMD Rs. | Remarks |
| 1 | KNSM | AMP | Amalapuram | B-CLASS | PUCCA (10X10 SFT) | AMAMO008 | Clock Room & Mobile Accessories | 750+GST | 35,000 | Reserved for SC Category |
| 2 | KNSM | AMP | Amalapuram | B-CLASS | PUCCA (13 X 10 SFT) | AMAMP004 | Bakery & Chips | 750+GST | 40,000 | - |
| 3 | KNSM | AMP | Amalapuram | B-CLASS | Pucca (42 x 28) | AMAMT005 | Toilets | 750+GST | 20,000 | - |
| 4 | KNSM | AMP | MUGANDA | C-CLASS | Open Space (96 SFT) | AMMGO020 | Soda & Cool Drinks | 250+GST | 10,000 | - |
| 5 | KNSM | RVPM | Ravulapalem | B-Class | OPEN SPACE ( 06x06 SFT) | RVRVO009 | Water Kisok | 750+GST | 40,000 | - |
| 6 | KNSM | RVPM | Ravulapalem | B-Class | OPEN SPACE ( 150x20 SFT) | RVRVL014 | Cycle Stand-2 | 750+GST | 50,000 | - |
| 7 | KNSM | RVPM | Ravulapalem | B-Class | Pucca (6.5 X 10 SFT) | RVRVP020 | ATB COUNTER | 750+GST | 40,000 | - |
| 8 | KNSM | RVPM | Kothapeta | C-Class | O.S (1500 sft) | RVKTL015 | MOTOR CYCLE STAND & Parking place. | 250+GST | 35,000 | - |
| 9 | KNSM | RVPM | Atreyapuram | C-Class | PUCCA ( 07x06 SFT) | RVAYP017 | FANCY & GENERAL STORES | 250+GST | 5,000 | - |
| 10 | KNSM | RAZOLE | Razole | C-Class | O.S ( 06x06 SFT) | RZRZO007 | ATB COUNTER | 250+GST | 40,000 | - |
| 11 | KNSM | RCPM | R.C.PURAM | C-Class | PUCCA (116 SFT) | RPRPP002 | SODA COOL DRINKS | 250+GST | 60,000 | - |
| 12 | KNSM | RCPM | R.C.PURAM | C-Class | PUCCA (116 SFT) | RPRPP003 | Bakery & Chips | 250+GST | 60,000 | - |
| 13 | KNSM | RCPM | R.C.PURAM | C-Class | OPEN (8.3 X 12 SFT) | RPRPO008 | ATB COUNTER | 250+GST | 30,000 | - |
| 14 | KNSM | RCPM | AMUJURU | C-Class | PUCCA (130 SFT) | RPAJO026 | GODOWN | 250+GST | 20,000 | - |
| 15 | KNSM | RCPM | VELLA | C-Class | OPEN (16 SFT) | RPVLO025 | PAN SHOP | 250+GST | 10,000 | - |

06/10/26

DISTRICT PUBLIC TRANSPORT OFFICER
APPTD (APSRTC)
Dr. B.R. Ambedkar Konaseema District
AMALAPURAM